ఇంటర్ ఫలితాల్లో శ్రీ గాయత్రి హవా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ జూనియర్ ఇంటర్ ఫలితాల్లో శ్రీ గాయత్రి విద్యార్థులు అద్భుత విజయం సాధించారు.అన్ని గ్రూపుల్లో తమకు తిరుగులేదని నిరూపించారు. స్టేట్ ఫస్ట్‌తో పాటు టాప్ టెన్‌లో శ్రీ గాయత్రి విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ పివిఆర్‌కె మూర్తి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంపిసిలో డి. రుత్విక, పి.వెంకట్ గౌడ్‌లు 467/470 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారని చెప్పారు. బైపిసిలో 436/440 మార్కులతో పి. వైష్ణవి రెండో స్థానంలో నిలిచింది. ఎంఇసిలో 494/500 మార్కులతో బి.ప్రీతి రెండో స్థానం సాధించింది. సిఇసిలో 488/500 మార్కులతో మున్నావర్ సుల్తానా ఐదో స్థానంలో నిలిచారు. జాతీయ స్థాయి పరీక్షల్లో కూడా తమ విద్యార్థులు ఇవే ఫలితాలను కనబరుస్తారని విశ్వాసం వ్యక్తంచేశారు. విజయం సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులు, సిబ్బందికి శ్రీ గాయత్రి చైర్మన్ పివిఆర్‌కె మూర్తి శుభాకాంక్షలు తెలిపారు.

సందర్శన

లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ చోప్రా, ఎవిఎస్ఎమ్, డిజిఎన్‌సిసితో పాటు ఎయిర్ కమాండర్ ఎన్ఎన్ రెడ్డి, కల్నల్ ఎస్ రామలింగం, తదితరులు సికింద్రాబాద్‌లోని బైసన్ ట్రైనింగ్ గ్రౌండ్‌ను బుధవారం సందర్శించారు. ఎన్‌సిసి బోధనా సిబ్బందికి శిక్షణ ఇచ్చే వివిధ అంశాలపై జనరల్ ఆఫీసర్‌కు వివరించారు.

విజ్ఞాపన పత్రం

ఎట్ న్యూస్ రిపబ్లిక్ చానల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. బుధవారం మీడియా అకాడమీ కార్యాలయంలో చైర్మన్‌ని కలిసిన ఎట్ న్యూస్ రిపబ్లిక్ ఛానల్ ఉద్యోగులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

'బిల్ట్' భూములు అమ్ముకుండ్రు

- అధికార పార్టీ అండదండలతోనే..
- భూమిలోని జెండాలు పీకేసిన కార్మికులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిల్ట్ (బల్లార్‌పూర్ ఇండ్రస్టీ లిమిటెడ్)కు సంబంధించిన విలువైన భూములను యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా అమ్ముకుంటోంది. దీంతో కార్మికులు బుధవారం ఆ భూమిలో ధర్నా చేశారు. ఏటూరునాగారం సమీపంలోని కమలాపూర్‌లో ఉన్న ఈ మిల్లును మూసేసి ఐదున్నరేండ్లు అయింది. అయితే, కంపెనీ లాభాల్లో ఉన్నప్పుడు కొన్న విలువైన భూములను యాజమాన్యం గట్టుచప్పుడు కాకుండా అమ్ముకుంటోంది. జనగామ సమీపంలోని రఘునాథపల్లి మండలం నిడిగొండ వద్ద 60 ఎకరాల భూమిని రూ.100 కోట్లకు అమ్మేసింది. ఈ విషయం తెలుసుకున్న కార్మికులు అక్కడికెళ్లి ధర్నాకు దిగారు. భూముల్ని అమ్ముకున్న విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న కార్మికులు రెండు లారీల్లో తరలి వచ్చారు. భూముల వద్దకు చేరుకొని రియల్ ఎస్టేట్ పేరుతో వెలిసిన జెండాలను తొలగించారు. అప్పటికే విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకొచ్చి కార్మికుల్ని అడ్డుకున్నారు. పది మందిని అదుపులోకి తీసుకొని అనంతరం వదలి పెట్టారు. కార్మికులు కమలాపూర్ నుంచి సద్దులు తెచ్చుకొని అక్కడే భోజనం చేశారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క, సిపిఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అక్కడకు చేరుకొని కార్మికులకు అండగా నిలిచారు. నాలుగు గంటలకు పైగా ఆ భూముల్లోనే నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

Bilt
ఇటి స్థలం బల్లార్‌పూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
Bilt

కంపెనీ మూసేశాక అమ్మకాలు

కమలాపూర్‌లోని బల్లార్‌పూర్ ఇండస్ట్రీ లిమిటెడ్ కంపెనీకి పలు ప్రాంతాల్లో విలువైన భూములు ఉన్నాయి. భద్రాచలంలోని లక్ష్మీపురంలో 7 ఎకరాలు, జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామ సరిహద్దుల్లో హన్మకొండ–హైదరాబాద్ జాతీయ రహదారిని అనుకొని 60 ఎకరాల భూమి ఉంది. దీని విలువ రూ.100 కోట్లు. 2014లో బిల్ట్‌ను మూసేసిన యాజమాన్యం 2015లో ఈ భూముల్ని రియల్ ఎస్టేట్ వ్యాపారికి విక్రయించింది. ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారి హోంమినిస్టర్ మహమూద్ అలీకి దగ్గరి బంధువని తెలిస్తున్నది. భూమిని చదును చేసి గజానికి ఏడు వేల రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు. కంపెనీ నష్టాల్లో ఉంటే అప్పుడే ఈ భూముల్ని విక్రయించి కంపెనీ నడిపించాలి. కానీ కంపెనీ మూసేసిన ఏడాది తరువాత విక్రయించారు.

ప్రభుత్వం స్పందించాలి : సీతక్క, ఎమ్మెల్యే

పేపర్ మిల్లును పున:ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి సత్వర న్యాయం చేయాలి. కార్మికులకు 52 మాసాల పెండింగ్ వేతనాలు ఇప్పించాలి. చనిపోయిన 30 మంది కార్మికుల కుటుంబాల్ని ఆదుకోవాలి. కార్మికులు కష్టపడి ఉత్పత్తి చేసిన సంపాదనతో కొనుగోలు చేసిన భూములు కార్మికులకే చెందాలి. బిల్ట్ పరిశ్రమను వెంటనే తెరిపించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి.

అధికార పార్టీ అండతో ఆస్తుల అమ్మకం

మోకు కనకారెడ్డి– సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి

అధికార పార్టీ అండతోనే బిల్ట్ యాజమాన్యం భూముల్ని అమ్ముకుంటోంది. కంపెనీ లాభాల్లో ఉన్నప్పుడు కొనుగోలు చేసిన ఆస్తుల్ని కార్మికులకు తెలియకుండా విక్రయించడం సరికాదు. కమలాపూర్ పేపర్ మిల్లు కార్మికులకు సిపిఐ(ఎం) అండగా ఉంటుంది.

అన్నారం పంప్‌హౌజ్

మూడో మోటార్ ప్రారంభం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు సమీపంలో నిర్మించిన అన్నారం పంప్‌హౌజ్‌లోని మూడో మోటార్‌ను ఇంజినీరింగ్ అధికారులు బుధవారం ప్రారంభించారు. మొత్తం 8 మోటార్లను బిగించగా, ఇప్పటివరకు వారం రోజుల్లో రెండు మోటార్లను రన్ చేశారు. బుధవారం మూడో మోటార్ సైతం విజయవంతంగా నడిచింది. కన్నెపల్లి పంప్‌హౌజ్ నుంచి అన్నారం బ్యారేజీలోకి ప్రాణహిత నీటిని ఎత్తిపోస్తున్నారు. ఇప్పుడు అన్నారం ప్రాజెక్ట్‌లో 6 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, గ్రావిటీ కెనాల్ ద్వారా పంప్‌హౌజ్‌కు చేరిన నీటిని మూడు మోటార్ల ద్వారా సుందిళ్ల ప్రాజెక్టుకు ఎత్తిపోస్తున్నారు. ఇప్పటి వరకు మూడు మోటార్ల ద్వారా 0.5 టీఎంసీల నీటిని ఎత్తిపోశారు. త్వరలోనే మరిన్ని మోటార్లను ప్రారంభించి సుందిళ్ల బ్యారేజీని కాళేశ్వరం జలాలతో నింపుతామని ప్రాజెక్ట్ ఈఎన్‌సీ నల్ల వెంకటేశ్వర్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

మహిళాభద్రతలో ప్రభుత్వాలు విఫలం

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహిళలు, బాలికలపై లైంగిక దాడులు, హత్యలు, వేధింపులు పెరుగుతున్నా వారికి భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి విమర్శించారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలోని మంచికంటి భవన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 2015 నుంచి ఇప్పటి వరకు చిన్న పిల్లలపై లైంగిక దాడులు 38 వేలకుపైగా జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిందితులు బెయిల్ మీద విడుదలై తిరుగుతున్నారని తెలిపారు. చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. దేశంలో రోజురోజుకీ ఆడపిల్లల నిష్పత్తి కూడా తగ్గిపోతుందని, బిజెపి పాలిత రాష్ట్రాలతో పాటు తెలంగాణలోనూ పిల్లలపై లైంగికదాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళా కమిషన్ కూడా లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. మద్యం, డ్రగ్స్, అశ్లీల చిత్రాలను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని, స్త్రీ ఔన్నత్యాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని, మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఇవి అమలు చేయకపోతే గ్రామ గ్రామాన మహిళలను చైతన్యపరిచి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రేణుక, ఎం.జ్యోతి, ఎన్.లీలావతి, సిహెచ్.శకుంతల. కె.కృష్ణ కుమారి, సందకూరి లక్ష్మి తదితరులు ఉన్నారు.

కుటుంబం ఆత్మహత్యాయత్నం

భార్య, కుమారుడు మృతి, భర్త పరిస్థితి విషమం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆర్థిక ఇబ్బందులు తాళలేక కుటుంబం ఆత్మహత్యాయత్నం చేసింది. భార్య, కుమారుడు మృతిచెందారు. భర్త పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో బుధవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పట్టణంలోని సంతోష్‌నగర్‌లో నివాసముండే పారేపల్లి లోకేశ్వర్(45)కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. సంవత్సర కాలంగా ఉద్యోగం లేకపోవడంతో లోకేశ్వర్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకొని తాను తాగి, భార్య, పెద్ద కుమారుడికి తాగించాడు. చిన్నకుమారుడు రోహిత్‌కు తాగించేందుకు ప్రయత్నించగా వాసన రావడంతో నిరాకరించాడు. తెల్లవారుజామున లోకేశ్వర్ తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్టు హైదరాబాద్‌లోని తన సోదరికి ఫోన్ చేసి చెప్పాడు. ఆమె వెంటనే నల్లగొండలో నివాసముంటున్న సోదరుడికి ఫోన్ చేసి విషయం తెలిపింది. సోదరుడు వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారమందించాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునే సరికే భార్య చంద్రకళ(40), కుమారుడు లోహిత్(12) మృతిచెందారు. అపస్మారక స్థితిలో ఉన్న లోకేశ్వర్‌కు ఏరియాస్పత్రిలో ప్రాథమిక చికిత్స అందించాక, మెరుగైన వైద్యం కోసం ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలంలో సూసైడ్‌నోట్ లభ్యమైంది. ఘటనా స్థలాన్ని ఇన్‌చార్జి డీఎస్పీ రమేశ్‌గుప్త, వన్‌టౌన్ సీఐ సదా నాగరాజు సందర్శించారు. కేసు దర్యాప్తులో ఉంది.

కారు డోర్ లాక్..

ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆడుకుంటూ వెళ్లి కారు ఎక్కిన ఇద్దరు చిన్నారులు డోర్‌లాక్ అయి ఊపిరి ఆడక మృతిచెందారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ముజాహిద్‌నగర్‌లో బుధవారం వెలుగుజూసింది. ఒకటవ పట్టణ ఎస్‌హెచ్‌వో ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. ముజాహిద్‌నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ రియాజ్(10), మహమ్మద్ బద్రుద్దీన్(5) కలిసి మంగళవారం మధ్యాహ్నం ఆడుకున్నారు. ఈ క్రమంలో మూడు గంటల సమయంలో కనిపించకుండా పోయారు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులూ గాలించినా చిన్నారుల జాడ తెలియలేదు. బుధవారం తెల్లవారుజామున కాలనీకి చెందిన ఓ వ్యక్తి తన కారు తాళం తీయగా, అందులో ఇద్దరు చిన్నారులు విగత జీవులుగా కనిపించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధిత కుటుంబ సభ్యులను పిలిపించారు. వారు తమ పిల్లలేనని బోరున విలపించారు. కార్‌డోర్ లాక్ అవడంతోనే ఊపిరి ఆడక మృతి చెంది ఉంటారని పోలీసులు భావించారు. ఊపిరి ఆడకపోతే వాంతులు అవుతాయని, కారులో అలాంటి ఆనవాళ్లు ఏవీ లేవని వైద్యులు అనుమానం వ్యక్తం చేశారు. చిన్నారుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

బివి రాఘవులుకి రైతుల మొర

తనవంతుగా పోరాడతానని హామీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తీర్థాల నుంచి వి.వెంకటాయపాలెం జాతీయ రహదారి కోసం భూమి కోల్పోనున్న రైతులు బుధవారం ఖమ్మం నగరంలోని సుందరయ్య భవనంలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులును కలిశారు. ప్రభుత్వం జాతీయ రహదారి నిర్మాణం కోసం జిల్లాలో 90.5 కిలోమీటర్ల నుంచి 112 కిలోమీటర్ల వరకు తీర్థాల, కామంచికల్, రేగులచలక, రఘునాథపాలెం, బల్లేపల్లి, వి.వెంకటాయపాలెం రెవెన్యూ గ్రామాల నుంచి భూ సేకరణ చేయాలని గెజిట్ విడుదల చేసిందని వివరించారు. ఆయనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ.. సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. భవిష్యత్ పోరాట కార్యాచరణలో పాలుపంచుకుంటానని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టాన్ని విస్మరిస్తోందన్నారు.



సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులుకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

ఖమ్మానికి అతి సమీపంలో ఉన్న వ్యవసాయ భూములు తీసుకోవడం వల్ల ఆహార కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఇందులో ఎక్కువ భాగం భూమి కూరగాయలు, తోటలు, గ్రానైట్ డోలమైట్, బైరటీస్ గనులు కలిగిన భూములు కావడంతో కేంద్ర ప్రభుత్వం అలాట్‌మెంట్ విషయంలో మరోసారి సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాఘవులను కలిసిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు ఎస్.నవీన్‌రెడ్డి, రైతు ప్రతినిధులు తక్కెళ్లపాటి భద్రయ్య, వేములపల్లి సుధీర్, నున్నా రవి, మందనపు రవీందర్, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, శేషగిరి ఉన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

రిలేదీక్షల్లో టిఎమ్‌యు నేతలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టిఎమ్‌యూ) ప్రధాన కార్యదర్శి ఇ అశ్వత్థామరెడ్డి డిమాండ్ చేశారు. ఆర్టీసీలో అపరిష్కృతంగా ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రెండు రోజుల రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావంనాటికే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్ ఉన్నదని, దాన్ని నెరవేరుస్తామని గతంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని తెలిపారు. స్వరాష్ట్రం సిద్ధించి ఐదేండ్లు దాటిపోయినా ఇప్పటికీ ఆ హామీ అమలుకు నోచుకోలేదన్నారు. 2017 ఏప్రిల్ 1 నుంచి జరగాల్సిన వేతన సవరణ ఇప్పటికీ అమల్లోకి రాలేదని, దీనిపై ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.కండక్టర్లు, డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్యారేజీకార్మికుల పనిభారాల్ని తగ్గించాలని కోరారు. సీసీఎస్, పీఎఫ్, ఎస్ఆర్‌బీఎస్ బకాయిలను తక్షణం చెల్లించాలన్నారు. ఆర్టీసీ టీఎమ్‌యూ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్ థామస్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ నష్టాలకు కార్మికులు బాధ్యులు కాదని, అద్దెబస్సుల్ని రద్దు చేసి, కొత్త బస్సులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సకల జనుల సమ్మె వేతనాన్ని ఇప్పటివరకు కార్మికులకు చెల్లించలేదని, కారుణ్య నియామకాల ఊసే లేదని అన్నారు. దీక్షలకు 1104 యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి శంకర్ మద్దతు తెలిపారు. కార్మికులు ఐక్యంగా పోరాడి డిమాండ్లు సాధించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో టీఎమ్‌యూ రాష్ట్ర నాయకులు బీవీ రెడ్డి, కమలాకర్‌గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. రంగారెడ్డి రీజియన్ (అర్బన్) కార్మికులు రిలే దీక్షల్లో కూర్చున్నారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Registered Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Contact Numbers: Tel: +91 40 3980 4333; Fax: +91 40 3980 4320
E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com
Corporate Identity Number: L24239AP2005PLC047518

NOTICE

Notice is hereby given, pursuant to Regulation 29 and 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, that a meeting of the Board of Directors of the Company will be held on Friday, August 02, 2019, inter-alia, to consider and approve the Un-audited Financial Results of the Company for the quarter ended June 30, 2019.

By Order of the Board
For **Laurus Labs Limited**

Place: Hyderabad
Date: July 24, 2019

Sd/- **G.Venkateswar Reddy**
Company Secretary

యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ ఆధీనంలోనిది)
(ఇ.నం.:-11, హేమంత బసు సరాని, కోల్‌కత 700001) హైదరాబాద్ రీజినల్ కార్యాలయం #5-9-211/1, 3వ అంతస్తు, జె.డి.ఆర్కేడ్ చీరాగ్ అలీ లేను, అబిడ్స్, హైదరాబాద్-500 001 ఫోన్.నం: ఫోన్ నం.40-23207395, 7396, 23207397 (సిఆర్ఎం)

మెగా ఇ-వేలం అమ్మకం నోటీసు

అనుబంధం-IV-ఎ (రూల్ 8(6)కు నియమ నిబంధనలు చూచుట)
స్థిరాస్తుల యొక్క విక్రయం ఇ-వేలం పబ్లిక్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 (6) నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.

సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నోటీసు ఇవ్వడమేమనగా దిగువఆస్తుల వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌డ్ యూనైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్), నిర్మాణాత్మక (లాంఛన ప్రాయం)/భౌతిక స్వాధీనతలు (ప్రతి ఆస్తి ఎదురుగా పేర్కొన్న) యూనైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి ద్వారా యూనైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయిలు పేర్కొన్న బకాయిలు మరియు తదుపరి వడ్డీ, చార్జీలు, ఖర్చులు వగైరా తిరిగిరాబట్టుకొనుటకు "ఏది ఎక్కడ ఉందో" "ఆ పద్ధతి పై" మరియు "ఏది ఏమైనా ఆ" పద్ధతి పై 27.08.2019న విక్రయించబడును. దిగువ సమర్పించిన ప్రతి ఆస్తి కొరకు రిజర్వ్ ధర మరియు బయానా (ఇఎండి) ఇవ్వబడింది:

ఇ-వేలం తేది: (ఆస్థి కొరకు): 27.08.2019
సమయం: 11.30గం.ల నుండి 3.30 గం.ల వరకు ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడగింపు
బయానా దాఖలుకు చివరి తేది & సమయం మరియు డాక్యుమెంట్‌లు: 26.08.2019 (సా.5.00గం.ల వరకు)
ఆస్థి తనిఖీ: 17.08.2019న మ.2.00గం.ల నుండి 4.00గం.ల వరకు.
బ్యాంక్‌కు తెలిసిన ఆస్తులపై రుణాల వివరాలు-లేవు
ప్రతి ఆస్థికి ఎదురుగా ఇచ్చిన బయానా తిరిగిచెల్లింపునకు ఖాతా వివరాలు

క్ర సం	రుణగ్రహీత/హామీదారుల పేరు మరియు చిరునామా శాఖ మరియు టెలిఫోన్ నం. యొక్క పేరు మరియు చిరునామా	ఆస్థి యొక్క ప్రదేశం & వివరాలు	(ఎ) డిమాండ్ నోటీసు తేది (బి) స్వాధీనత తేది (సి) విక్రయించిన ఆస్థి కొరకు బకాయిలు	(ఎ) రిజర్వ్ ధ (బి) ఇఎండి (సి) బిడ్ పెంపుదల (డి) సంప్రదించాల్సిన వ్యక్తి
1	**1. శ్రీ భూక్యా లింగం నాయక్** (రుణగ్రహీత) చిరునామా: ఇ.నం. 3-69/5/9/2, రేకుర్తి గ్రామం, కరీంనగర్-505001 **2. శ్రీమతి భూక్యా లావణ్య (సహ రుణగ్రహీత),** చిరునామా: ఇ.నం.3-69/5/9/2, రేకుర్తి గ్రామం, కరీంనగర్-505001 శాఖ: కరీంనగర్ చిరునామా: దిగువ అంతస్తు, సాయి ఎన్‌క్లేవ్, కెమిస్ట్ భవన్ వెనుక, ఫ్లాట్ నం.102, జ్యోతినగర్, కరీంనగర్-505002 (08782)253020	రేకుర్తి గ్రామం, కరీంనగర్ మండలం మరియు జిల్లా-505001 వద్ద ఇంటి నం.3-69/5/9/2 యొక్క ఇమిడియున్న నివాస ఇల్లు, సర్వే నం.65, దిగువ అంతస్తు 1060 చఅడుగుల వద్ద పునాది ఏరియా, ప్లాట్ నం.21లోని భాగం 1వ అంతస్తు, 273 చ.అడుగులు **యాజమాని ఆస్తి: భూక్యా లింగం నాయక్**	ఎ) 02.02.2019 బి) 18.06.2019 సి) రూ.28,78,822.00 (కేవలం ఇరవై ఎనిమిది లక్షల డెబ్బైఎనిమిదివేల మరియు ఎనిమిదివందల ఇరవై రెండు రూపాయాలు) (+) ప్లస్ వడ్డీ తేది వరకు & ఇతర ఖర్చులు గమనిక: కేవలం ఆస్థి నిర్మాణాత్మక/లాంఛనప్రాయ స్వాధీనత క్రింద (రూల్ 8(1) & 8(2) క్రింద)	**రిజర్వ్ ధర: రూ.30,00,000.00** (కేవలం ముప్పై లక్షల రూపాయాలు) **బయానా:** రూ.3,00,000.00 (కేవలం మూడు లక్షల రూపాయాలు) **బిడ్ రెట్టింపు:** రూ.10,000.00 **బయాన ఎ/సి వివరాలు:** ఎ/సి-21110156001009 **ఐఎఫ్ఎస్‌సి కోడ్-** UTBI0KMN855 యూనిటైడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కరీంనగర్ శాఖ సంప్రదించాల్సిన వ్యక్తి: మేనేజర్ కరీంనగర్ (08782-253020 bmkmn@unitedbank.co.in

విక్రయ యొక్క షరతులు మరియు నియమాలు వివరాలకు, లింక్ (ఇ వేలం) చూడండి ఇండియా వెబ్‌సైట్‌లో **www.unitedbankofindia.com** ఏర్పాటు చేయబడింది.

తేది: 25.07.2019
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్, అర్బ

గిఫ్ట్ ఎ స్మైల్ ఛాలెంజ్‌కు విశేష స్పందన

- విస్తృతంగా సేవా కార్యక్రమాలు
- కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు జన్మదినం సామాజిక పండుగగా జరిగింది. కెటిఆర్ పిలుపు నేపథ్యంలో గిఫ్ట్ ఎ స్మైల్ ఛాలెంజ్‌కు విశేష స్పందన లభించింది. రాజ్యసభ సభ్యులు సంతోష్‌తో ప్రారంభమైన సామాజిక సేవా పరంపర రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగింది. టిఆర్ఎస్ శ్రేణులు, కెటిఆర్ అభిమానులు బుధవారం ఎక్కడికక్కడ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదాన శిబిరాలు, రోగులకు పండ్లు పంపిణీ, అనాథాశ్రమాలకు విరాళాలు, పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, మొక్కల పెంపకం, అడవులను దత్తత తీసుకోవడం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు సైతం భాగస్వాములయ్యారు. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ కేథరిన్ హడ్డా నగరంలోని ఒక సేవా సంస్థకు తన సొంత నిధుల నుంచి డొనేషన్ ఇచ్చి, తమ ప్రియమిత్రుడు కెటిఆర్‌కి శుభాకాంక్షలు అంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కీసరలోని సుమారు 2042 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్ ను అభివద్ధి చేస్తానని, నగర పౌరులకు ఒక లంగ్ స్పేస్ క్రియేట్ చేస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీ కె నవీన్ రావుతో పాటు నగర మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, పలువురు ఎమ్మెల్యేలు ఇలా అనేక మంది గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. కెటిఆర్ జన్మదినం సందర్భంగా తెలంగాణ భవన్‌లో మంత్రి తలసాని కేక్ కట్ చేశారు.

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు రక్తదానం చేశారు. కెటిఆర్ అభిమాని, దరువు ఎండి కరణ్ రెడ్డి నగరంలోని ఓ అనాథాశ్రమాన్ని సందర్శించి కెటిఆర్ జన్మదినం పురస్కరించుకుని రూ.25వేల విరాళం అందజేశారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగస్వాములై సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వారందరికీ, శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కేటీఆర్ కతజ్ఞతలు తెలిపారు. సినీ ప్రముఖులు దేవి శ్రీ ప్రసాద్, ఎస్.ఎస్ తమన్, వంశీ పైడిపల్లి, నటులు అల్లరి నరేష్, సుధీర్ బాబు, ఉపాసన కొణిదెల, రామ్ చరణ్, దర్శకుడు హరీష్ శంకర్, విజయ్ దేవరకొండ, సీనియర్ నటులు నరేష్, హీరోలు మహేష్ బాబు, తనీష్, మంచు మనోజ్, నితిన్ తదితరులు కెటిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులు అంబటి రాయుడు, సానియా మీర్జా, వివిఎస్ లక్ష్మణ్, పారుపల్లి కశ్యప్, మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీలు, జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తదితరులు ట్విట్టర్‌లో శుభాకాంక్షలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE
I ADDL.CHIEF JUDGE: C.C.C
AT: SECUNDERABAD
I.A. NO. 947 OF 2019
IN
A.S.S.R.NO. 873 OF 2019

Between:
Amir Abbas Ali Khan died per Lrs.,
& Others
...Petitioners/Appellants
AND
K.Krishna Kumar & others
...Respondents/Respondents

To,
K.Krishna Kumar, S/o K.V. Raja Rao,
Aged about 36 years, Occ: Business,
R/o 1-11-223/2/1, Anjani, Begumpet,
Secunderabad.

This is to bring to your kind notice that appellants filed appeal against the judgment and decree in O.S.no. 549/2014 with a delay of 30 days. The said proceedings stands posted to 6/08/2019. You are hereby called, upon to appear before the court of Hon'ble I Addl Chief Judge, City Civil Court, Secunderabad on 06/08/2019 at 10.30 A.M. failing which the court shall proceed with the next step in the matter.

// issued under the orders of the court //
A.SRINIVAS REDDY
ADVOCATE
H.N0.6-1-136, FLAT NO.102,
'B'-BLOCK, SUNRISE ENCLAVE,
BALARAM COLONY,
PADMA RAO NAGAR,
SECUNDERABAD - 500 025.